విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 21, జనవరి 2024

సోషలిస్టు విప్లవాన్ని సాధించిన
మహా విప్లవ నేత వి.ఐ.లెనిన్

- ప్రతి ప్రజా పోరాటంలో లెనిన్ మార్క్
- దోపిడీలేని నవ సమాజంలో భాగస్వామ్యం కావాలి
- లెనిన్ శత వర్ధంతి కార్యక్రమంలో జాఫర్..
- సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నివాళులు..

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ప్రపంచ శ్రామికవర్గ విముక్తి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అనంతపురం సీపీఐ జిల్లా కార్య దర్శి సి.జాఫర్ తెలిపారు. ఆదివారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జాఫర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లెనిన్ వర్ధంతి కార్యక్రమం జరుపుకోవడం అంటే అది ఒక బాధ్యతని, విప్లవ కార్యాచరణ అర్థం చేసుకోవడం, మారుతున్న ప్రతి పరిస్థితికి ప్రతి మలుపునకు మార్పిజాన్ని అన్వయించాడని, అందుకే శ్రామిక వర్గం విముక్తి కోసం పనిచేసే ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త లెనిన్ జీవితాన్ని అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి ప్రజా పోరాటంలో లెనిన్ కనిపిస్తున్నాడని, వినిపిస్తున్నాడని, జీవిస్తున్నాడన్నారు. లెనిన్‌లాగే మానవత్వం ఉన్న మనుషులుగా, అంతరాల్లేని దోపిడీలేని నవసమాజం నిర్మించే కృషిలో భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, తాడిత, పీడిత ప్రజానీకానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజారెడ్డి, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, మిడిల్ క్లాస్ జిల్లాశాఖ కన్వీనర్ కో కన్వీనర్లు చెన్నకేశవులు, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి ఏ.ఐ.వై.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ నాయకులు ధనుంజయ శ్రీకాం త్ షకీల్ సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఖాజా, మునాఫ్ ప్రజా సంఘాల సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి
పంపించాల్సిందే

- మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే.. రాష్ట్రం సర్వనాశనం కావడం ఖాయ మని... జగన్‌ను ఇంటికి పంపిద్దా మని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం లోని తన క్యాంపు కార్యాలయం లో ఆదివారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. పన్నులు, ఛార్జీల పేరుతో ప్రజల రక్తాన్ని పీల్చేశారని, మద్యపాన నిషేధమని ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి వచ్చాక ఆ ఊసెత్తకుండా నాసిరకం మద్యంతో ప్రాణాలు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ఆర్టీసీ ఛార్జీలు, కరెంట్ ఛార్జీలు ఇష్టానుసారం పెంచారన్నారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు. నాలుగేళ్లుగా అధిక వర్షాలు కురిసినా.. వ్యవసాయానికి నీరు అందించలేని అసమర్థపాలన ఇదన్నారు. నేటికీ ఉపాధి కోసం వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. ఎమ్మెల్యేలు మాత్రం భూకబ్జాలు, దందాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారని విమర్శించారు. నీతి, నిజాయతీతో రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలని.. అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. సమావేశంలో రాష్ట్ర కురుబ సాధికార సమితి కన్వీనర్ గంగులకుంట రమణ, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, బోయ జయరాములు, రాప్తాడు మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, రాప్తాడు సర్పంచ్ తిరుపాల్ పాల్గొన్నారు.

నేస్తమా... కుశలమా!

1995-96 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హొన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక కార్యక్ర మంలో కలుసుకున్నారు, పూర్వ ఉపాధ్యాయుల సమీక్షంలో కలుసుకున్న వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.. నేస్తమా కుశలమా అంటూ ఒకరికినొకరు పలకరించుకున్నారు, యోగక్షేమాలు గురించి తెలు సుకున్నారు ప్రస్తుతం వారు స్థిరపడిన రంగాల్లో గురించి ఒకరినొకరు చెప్పుకుంటూ, తమ సంతోషాన్ని పంచుకున్నారు, ఉపాధ్యాయులు నారా యణస్వామి, గుండురావు, వన్నారెడ్డి, రామస్వామిలను మెమొంటో శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బృందా చిత్రాన్ని తీసుకొని తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆనంద్, చంద్ర, హనుమంతు, గౌస్, వన్నూరుస్వామి, ముక్కన్న, సురేష్, రుద్రముని, రాజశేఖర్, మంజునాథ్‌స్వామి, మల్లికార్జున, మల్లాపురం శ్రీని వాసులు, రాముడు, శంకరమ్మ, రూప, వరలక్ష్మి, వాణి పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి ..

విశాలాంధ్ర-ఉరవకొండ: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరి ష్కరించాలని శనివారం ఉరవ కొండకు వచ్చిన జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన 12 మంది అంగన్వాడీ కార్య కర్తలపై అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి తెలి పారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 41 రోజులు పాటు న్యాయమైన సమస్యల కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

అన్నదాతల ఉసురుతీస్తున్న వైసీపీ ప్రభుత్వం..

రైతన్నలారా ఆత్మహత్యలు పరిష్కారం కాదు..
ప్రభుత్వం తక్షణమే ప్రాజెక్టులు నిర్మించి నీటిని నిల్వ చేయాలి..
జగన్‌ను ఇడుపులపాయకు పంపాల్సిన సమయం ఆసన్నమైంది..
సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : నాలుగున్నర సంవత్సరాలుగా అనం రైతులు కరువుకోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారని, వారి ఆత్మహత్యలకు వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొ న్నారు. సీపీఐ మధ్యతరగతి శాఖ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల సమేకంతో ఆది వారం అనంత కరువు-సాగు,తాగు నీటి పరిస్థితులపై నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. మధ్యతరగతి శాఖ కన్వీనర్ చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహా సాగు త్రాగినీటి విశ్లేషకుడు ఎస్ఎం భాషా, విశ్రాంత అధ్యాపకుడు చంద్రశేఖర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఎస్టీయూ జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, మధ్యతరగతి శాఖ కో-కన్వీనర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వర్షపు నీటిని సైతం నిల్వ చేయ డానికి ప్రాజెక్టులు నిర్మించాలని జాఫర్ డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఎకరా భూమికి సాగునీరు పారిం చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టక పోవడంతో నిస్స హాయ స్థితికి గురౌతున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఏకరవు పెట్టారు. ఒకప్పుడు గ్రామాలకు ఎవరు వెళ్ళినా పిలిచి భోజనం పెట్టే రైతన్న నేడు కాఫీ నీళ్ళు సైతం ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నాటక తెలంగాణ మహారాష్ట్ర చెన్నై కేరళ తదితర రాష్ట్రాలకు వలసలు వెళ్ళిపోతున్నారని విచారం వ్యక్తంచేశారు. పెద్దవడుగూరు మండలంలో పత్తి రైతులు కోట్ల రూపా యలు నష్టపోయారని వైసీపీ ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాలు ఎందుకూ పనికి రాకుండా పోయాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. అతివృష్టి అనావృష్టితో జిల్లా రైతులు అన్నమో రామచంద్రా అని అల్లాడిపోతుంటే సీఎం జగన్ వారిని పట్టించుకోకుండా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీల టిక్కెట్ల పంపిణీకి వ్యూహాలు రచించుకుంటున్నాడని ఏకరువు పెట్టారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలని, ప్రాజెక్టుల కట్టడాల్లో భూమిని కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో జిల్లాలోని ప్రాజెక్టులు పొంగి పొర్లి వందల టీఎంసీల నీరు వృధా అయిందని విచారం వ్యక్తంచేశారు. ప్రాజెక్టులు ఎన్ని ఉన్నా అదనంగా కనీసం ఒక్క టీఎంసీ నీటిని సైతం నిల్వ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని, నేటి పాలకులకు ముందస్తు ఆలోచన లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌ను ఇడుపులపాయకు పంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హెచ్ఎల్‌సీ ఆయకట్టు ద్వారా రావాల్సిన 32 టీఎంసీల నీటిని పూర్తిగా దిగువకు వదలాలని హెచ్ఎల్‌సి ఆయకట్టును ఆధునికీకరించాలన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు అడ్వకేట్ వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నాగరాజు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్యుడు, సూర్యనారాయణ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణ, కుల్లాయి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, సంతోష్‌కుమార్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, నాయకులు ధనుంజయ, మద్రిస్వామి, మునా పాల్గొన్నారు.

రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలి

ఆశా వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య.ఏఐటీయూసీ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా సదస్సు నీలం రాజశేఖర్ రెడ్డిభవన్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా వెంకట సుబ్బయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.3500 వేతనంలో కలిపి రాష్ట్ర ప్రభుత్వం వేతనం పెంచినామనడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో 50 వేల మంది ఉన్న ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేద న్నారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక కుటుంబం బతకాలంటే రూ.26 వేలు అవసరం అని చెబుతున్న సందర్భంలో ఆశావర్కర్లు 10 వేలతో ఎలా బతకాలన్నారు. కరోనాతో మరణించిన ఆశాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న 50 లక్షల ఎక్సగ్రేషియా 5 పైసలు కూడా ఇవ్వ లేద న్నారు. రిటైరైన ఆశావర్కర్లకు తోటి ఆశాలు చెందాలు వేసుకొని సత్కరిం చాల్సిన పరిస్థితి ఏర్పడడం ప్రభుత్వాలకు సిగ్గుచేటన్నారు. సమస్యలు పరి ష్కారం కాకపోతే దశలవారి ఆందోళనలు చేపతామన్నారు. సదస్సులో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఆశావర్కర్ల యూనియన్ నాయ కులు ఫాతిమా,చిట్టి, సుగుణ,దుర్గమ్మ, అనంతలక్ష్మి, హసీనా పాల్గొన్నారు.

మా ఉద్యోగాలు ఎక్కడ జగన్ మామయ్యా..!

సీఎం పర్యటనను అడ్డుకుంటాం.. విద్యార్థి సంఘం నాయకులు

కణేకల్లులో మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

విశాలాంధ్ర-కణేకల్లు: ఈనెల 23వ తేదీన ఉరవకొండలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు శాంతరాజ్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు పాద యాత్రలో మెగా డీఎస్సీ నిర్వహిస్తానని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలవుతున్నా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. ఖాళీగా ఉన్న ఉపా ధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయడంలో జగన్ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. తల్లిదండ్రులకు పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు ఒక్కటేనని, నాణ్య మైన విద్య ప్రతి ఒక్కరికీ అందాలని పదేపదే చెప్పి విషయాన్ని మరచి పోయాడని మండిపడ్డారు.

నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల పనుల అభివృద్ధి పేరుతో అధికార పార్టీ నాయకులు అవినీతి చేసి వేల కోట్ల రూపాయలు దండు కుంటున్నారన్నారు. అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, విద్య దీవెన, బటన్ నొక్కితే నేరుగా విద్యార్థుల తల్లులు ఖాతాలోకి డబ్బులు జమవుతాయన్నవి వట్టిమాటలు మాత్రమేనన్నారు. వైసీపీ ప్రభుత్వం స్పందించి డీఎస్సీ పోస్టులను భర్తీ చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయ కులు శ్యామ్ ప్రసాద్, శశికుమార్, ఆనంద్ రాజు, గంగరాజు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన సీఎం

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన నాలుగు న్నర సంవత్సర కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించకుండా పోలీస్ మరియు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని దీనికి నిరసనగా ఈనెల 23వ తేదీన ఉరవకొండకు వస్తున్న సీఎం పర్యటనను అడ్డుకుంటామని టీఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలుగు యువత నాయకులు మనీ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పిన సీఎం మాట నిలబెట్టుకోలేక పోయారని తెలిపారు. సీఎం అసమర్థత వల్ల రాష్ట్రంలో దాదాపు 300 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని దీనికి ఆయన పూర్తి స్థాయిలో బాధ్యత వహించాలన్నారు. జీవో నెంబర్ 117ను తీసుకొచ్చి గ్రామీణ పాఠశాలలను విలీనం చేసి విద్యార్థులకు విద్యను దూరం చేశారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో తెలుగు యువత నాయకులు షాహిద్, లక్ష్మీనారాయణ, ధనరాజు పాల్గొన్నారు.

ఎస్ కేయు వీసీకి సన్మానం...

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: స్థానిక రెవెన్యూ కాలనీ షిర్డీ నగర్ లోని వివేకానంద యోగ కేంద్రంలో ఆదివారం ఎస్ కె యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నూతనంగా ఎన్నికైన డా కె.హుస్సేన్ రెడ్డిని యోగ కేంద్ర సభ్యులు ఘనంగా సన్మానించారు. యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ హుస్సేన్ రెడ్డి శాంత స్వభావం కలిగిన వ్యక్తి ,మధ్య తరగతి వ్యవసాయ కుటుంబ నుంచి కష్టపడి ఎస్ కె యూనివర్సిటీ లో చదివి అదే యూనివర్సిటీ లో అనేక పదవులు .పొంది తరువాత ఇప్పుడు అదే యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్‌గా నియమించటం ఆనం దించ తగిన విషయం అని వక్తలు కొనియాడారు. ఎస్ కె యూనివర్సిటీ రిజిస్టర్ డాఎం.వి లక్ష్మయ్య కూడా సన్మానంలో పాల్గొన్నారు. డా కె హుస్సేన్ రెడ్డి రెవిన్యూ కాలనీ లోని వివేకానంద యోగ కేంద్ర దగ్గర వారి నివాసం వున్నారు.

'చిరు' కాదు సిరి ధాన్యాలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: 'చిరుధాన్యాలు కంటే తక్కువన్న భావన ఉందని, అది అందరూ అనుకున్నట్లు చిరుధాన్యాలు కాదు... సిరి ధాన్యాలు'. అని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్ట్సు కళాశాల మైదానంలో 'చిరు ధాన్యాల పండుగ' పేరుతో పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మేళా ఆదివారం రెండవ రోజుకు చేరుకుంది. వివిధ రకాల చిరుధాన్యాలతోపాటు, చిరుధాన్యాలతో చేసిన వంటకాల రుచులు అక్కడ లభించాయి. సెలవు రోజు కావడంతో అనేక మంది నగరవాసులు ఈ మేళాలోకి వచ్చి ఆసక్తిగా తిలకించారు. కొన్ని రకాల వంటల రుచులను కూడా చూశారు. ఎఎఫ్ ఎకాలజీ డెరెక్టరు వై.వి .మల్లారెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్యా అలవాట్లు ప్రారంభమయ్యాక ప్రధా నంగా ఆహారపు అలవాట్లలో అనేక మార్పులొచ్చేశాయమన్నారు. పిజ్జా, బర్గర్ల వంటివి సులభంగా ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. అయితే ఇటీవలి కలంలో పెద్దపెద్ద నగరాల్లో పాత పద్దతుల్లోకి చిరుధాన్యాల వాడకం పెరుగుతూ వస్తోందన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం దీని వాడకం తగ్గిందన్నారు. చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందొ చ్చున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

10కె రన్, 5కె వాక్ విజయవంతం

- సామాజిక సేవతో పాటు శారీరక శ్రమ కూడా ముఖ్యం : ఎస్పీ అనుబ్బరాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సామాజిక సేవ చేయడంతో పాటు శారీరక శ్రమ కూడా ముఖ్యమని ఎస్పీ కెకెఎన్ అనుబ్బరాజన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ అనంతపురం 10 కే పరుగు, 5కె నడక ఈవెంట్లను జిల్లా ఎస్పీఅనుబ్బరాజన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై మేఘాస్వరూప్, జెడ్పిపి సీఈఓ వైశ్ ప్ నైడియా దేవి, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్, ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్, జువాన్ మాన్యువల్ వైరాను ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ... ఈ రన్నింగ్ ద్వారా అనంత ప్రజల్లో చైతన్యం తీసుకురావడంపై ఆర్‌డీటీ గొప్ప చొరవ తీసుకుంది. సామాజిక రంగం నుండి ఇలాంటి కార్యక్రమాలను ఎల్లప్పుడు స్వాగతిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొంటున్న వారందరినీ అభినం దించారు. ఆడిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ మాట్లాడుతూ అనంత 10కె రన్ వంటి ఈవెంట్లను ప్రజల క్రీడల్లో పాల్గొన దానికి ఆరోగ్య స్పృహతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రోత్సహిస్తాయన్నారు. ఈ సంవత్సరం ఎక్కువమంది పాల్గొనేలా ప్రోత్సహించడానికి అనంత 5కే నడకను కూడా ప్రారంభించామన్నారు. కేవలం క్రీడల కోసమే కాకుండా ఆర్‌డీటీ కార్యక్రమా లకు సంఘీభావం తెలిపేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం 10కె రన్,5కె నడక తర్వాత అనంత కమ్యూ నిటీ రన్ అల్ట్రా మార్థాన్ రన్నర్, ఆర్‌డీటీ సమ్మిళిత పాఠశాలల నుండి 120 మందికిపైగా విద్యార్థులతో అనంత క్రీడా గ్రామం వద్ద మూడు కిలోమీటర్ల ట్రాక్లో పరిగెత్తారు. కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది పాల్గొన్నారు.

సీఐకి ఆర్యవైశ్యుల సన్మానం..

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ నాగార్జునను ఆదివారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు చంద్రా, జీఎస్టీ రవి, కేదార్ నాథ్, విశ్వనాథ్, నాగరాజు, లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో శాలువా పూలదండలతో సత్కరించారు. మంచిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

- రేపు ఉరవకొండకు రానున్న సీఎం
- అధికారులకు కలెక్టర్, ఎస్పీల సూచనలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 23వ తేదీ జిల్లా పర్యటన నేప థ్యంలో కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఆదివారం ఉరవకొండలోని పర్యటనా ప్రాంతాలు, ఏర్పా ట్లను పరిశీలించారు. హెలీప్యాడ్, పబ్లిక్ మీటింగ్ ప్రాం తాలను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి పోలీసు అధికా రులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, రెవెన్యూ, ఆర్ అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ఈనెల 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉరవకొండకు రానున్న నేపథ్యంలో ఆదివారం సీఎం పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఉరవకొండలోని అనంతపురం రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బాంక్ వద్ద ఏర్పాటు చేస్తున్న సభాస్థలి నుంచి హెలీప్యాడ్ వరకు కొనసాగుతున్న పను లను పరిశీలిం చారు. బారికేడింగ్, విద్యుత్, పెయింటింగ్, పారి శుధ్యం, హెలిప్యాడ్ పనులు, అప్రోచ్ రోడ్లు మొదలైన వాటిని వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓలు వి.శ్రీని వాసులురెడ్డి, రాణి సుస్మిత పాల్గొన్నారు.

విధ్వంసానికి ప్రతిరూపం వైసీపీ పాలన

-మాజీ మంత్రి కాలవ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: జగన్ రెడ్డి పాలన అంతా దోపిడీ, దౌర్జన్యాలు, విధ్వంసానికి ప్రతి రూపమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బొమ్మన హాళ్లోని టీడీపీ మైనార్టీ నాయకుడు ఖాజా వారి వివాహ వేడుకలకు హాజరైన సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ వైసీపీ ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అతిగతి పట్టించి సర్వనాశనం చేశారని ఈ పరిస్థితిలో చంద్రబాబు పాలన ఎంతో అవసరమని కాలవ శ్రీనివా సులు అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తారని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాలలో టిడ్కో ఇళ్లలో అసంపూర్తిగా ఉన్న రాష్ట్రం లో 10శాతం కూడా పనులు పూర్తి చేయలేని చెత్త ప్రభుత్వం అధికారంలో ఉండటం దురదృష్ట కరమన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని స్థితికి జగన్ రెడ్డి తీసుకొచ్చారని మండిపడ్డారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, పయ్యావుల నాగరాజు, మాజీ సర్పంచ్ కేశప్ప, టిడిపి నాయకులు గోరంట్ల వెంకటేశులు,కావలి రాము పాల్గొన్నారు.

లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..

లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: సమ సమాజం నిర్మాణం కోసం,ప్రపంచ పెట్టుబడి దారీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన లెనిన్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కూడా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సీపీఐ పార్టీ ఉరవ కొండ నియోజకవర్గం నాయకులు చెన్నారాయుడు అన్నారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి సందర్భంగా విడపనకల్లు మండల కేంద్రంలో లెనిన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడీకి, దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా ఉద్యమించిన విప్లవకారుడు లేనినని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్ బాబు, తేజ నిరంజన్ కుమార్, సందీప్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నాగలక్ష్మి, రమ్య హసీనా పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, సోమవారం 22 జనవరి 2024

ప్రపంచానికి సోషలిస్టు సమాజాన్ని పరిచయం చేసిన మహనీయుడు వీఐ లెనిన్

- ప్రపంచ పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదానికి వణుకు పుట్టించిన గొప్ప విప్లవకారుడు లెనిన్..
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

లెనిన్‌కు నివాళి అర్పిస్తున్న వేమయ్య యాదవ్, నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీసత్యసాయి : ప్రపంచానికి సోషలిస్టు సమాజాన్ని పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ అన్నారు. ప్రపంచ విప్లవ కారుడు కామ్రేడ్ వి.ఐ.లెనిన్ శతవర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టపర్తిలోని సీపీఐ కార్యా లయంలో నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్య దర్శి యం.వేమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేమయ్యయాదవ్ మాట్లాడుతూ పెట్టు బడిదారి సమాజం మారితేనే శ్రామిక ప్రజలకు దోపిడీ నుంచి విముక్తి లభిస్తుందని.. రష్యా ఫెడరేషనలో మార్క్సిస్టు విప్లవ పోరాట పంథాతో శ్రామిక పోరాటాన్ని నడిపి, సోషలిస్టు సమా జాన్ని స్థాపించి, ప్రపంచ పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదుల గుండెల్లో వణుకు పుట్టించిన ప్రపంచ విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్ అన్నారు. నేటికి కూడా పేదరికం, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం తొలగి పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యునిజం స్థాపన జరిగితే దోపిడీ రహిత సమాజం నిర్మాణం అవుతుందన్నారు. అయితే దోపిడీ వర్గాలు అడుగడుగున కమ్యునిస్టు పోరాటాలను అడ్డుకుంటున్నారని అన్నారు. భారత దేశంతో పాటు వలస పాలన నుండి విముక్తి చెంది, స్వాతంత్ర్యం సాధించిన చైనా కమ్యునిస్టు దేశం అభివృద్ధిలో నేడు ప్రపంచంలో అగ్రస్థానానికి పోటీపడుతోం దని, మన దేశంలో మాత్రం కులం, మతంపైన రాజకీయాలు చేస్తూ మనుషుల మధ్య విభేదాలను సృష్టిస్తూ, మతవాదులు, పెట్టు బడిదారులు దేశాన్ని దోచుకుంటూ, ప్రజల సొమ్ము కొల్ల గొడు తున్నారని అన్నారు. దేశం అభివృద్ధి పథం వైపు నడవా లంటే సోషలిస్టు సమాజమే ప్రత్యామ్నాయమన్నారు. లెనిన్ ఆశయాలను పూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లం రాజేంద్రప్రసాద్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్, పవిత్రమ్మ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్ పుట్టపర్తి సీపీఐ నాయకులు వెంకటనారాయణ పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి..

- సీపీఐ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వేమయ్య యాదవ్ ..

విశాలాంధ్ర-బ్యూరో, శ్రీ సత్యసాయి: రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సీపీఐ పార్టీ సేవలను పార్టీ అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సీపీఐ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సేవలను పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే గాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను కూడా ప్రజలకు వివరించి సీపీఐ పార్టీ అభివృద్ధి గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహదేవ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేంద్ర యాదవ్ తదితరులతో పాటు జిల్లాలోని సీపీఐ పార్టీ అన్ని మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

నాయకులకు వేమయ్య యాదవ్ ఘన సన్మానం

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : సీపీఐ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందిన కాటమయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన రాజేంద్రనాథ్ యాదవ్‌ను ఆదివారం సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పుట్టపర్తిలో జరిగిన సీపీఐ కార్య నిర్వాహక వర్గ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ కాటమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రైతు సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి రైతు సమస్యలు పరిష్కరణ దిశగా కృషి చేశాడని కొనియాడారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం కాటమయ్య సేవలకు గుర్తుగా ఆయనను రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు, అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సెక్రటరీగా ఉన్న రాజేంద్రనాథ్‌యాదవ్ ను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమంలో వేమయ్య యాదవ్ తో పాటు సత్యసాయి జిల్లాలోని పార్టీ కార్య నిర్వహక సభ్యులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శులు పాల్గొని పదోన్నతి పొందిన కాటమయ్య, రాజేంద్రనాథ్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు.

బీసీలకు టీడీపీలోనే అధిక ప్రాధాన్యం

- వైసీపీ ఒక్క చెరువునూ నింపలేదు..
- బీసీ వర్గాన్ని అణచివేసింది..
- మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి
-కొత్తపల్లె మండలంలో జయహో బీసీ

మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు : టీడీపీ హయాంలోనే బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరిగిందని. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొల్ల కుంట అంజన్నప్ప తెలిపారు. ఆదివారం కొత్తచెరువు మండలంలో జయహొ బీసీ కార్యక్రమంలో భాగంగా నారేపల్లి గ్రామం నుండి వందలాది మంది మైల్ సముద్రం కేసాపురం కోడప్పగానిపల్లి మైలేపల్లి లింగారెడ్డి పల్లి కొత్తచెరువు నాగిరెడ్డిపల్లి తలమర్ల పోతులకుంట లోచర్ల నుండి శ్రీవిద్య కళాశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీవిద్య కళాశాలలో జిల్లా వాల్మీకి సాధికారక అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పల్లె రఘునాథ్‌రెడ్డి, మాట్లాడుతూ బీసీ సామాజికవర్గానికి సముచిత స్థానం కల్పించింది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక సంస్థల్లోనూ ఎంపీ ఎమ్మెల్యే పాటు పాలు పదవులను కూడా వారికి ఇచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది కానీ వారికి ఎలాంటి నిధులు కేటాయించకుండా వారిని అణిచివేతకు గురి చేశారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులను నింపుతామని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాద యాత్ర చేపట్టాడని నాలుగున్నర సంవత్సరం చేయలేని పనిని ఒక నెలలో ఎలా సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క చెరువును కూడా నింపిన పాపాన పోలేదన్నారు తాము అధికారంలో ఉన్నప్పుడు అన్ని చెరువులను నింపామని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కలిసికట్టుగా పనిచేసే టీడీపీని గెలిపించాలని సూచించారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన జిల్లా అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్, వడ్డెర సాధి కారిక కమిటీ జిల్లా అధ్యక్షులు పల్లపు రవీంద్ర, కార్యదర్శి సుధాకర్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సోమశేఖర్, మండల కన్వీనర్ రామకృష్ణ ,టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సుబ్బ రాయుడు, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, ఆలకుంట శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపునకు నాయకులు కార్యకర్తలు శక్తివంతనం లేకుండా కృషి చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. కొత్త చెరువులో వివేకానంద స్కూల్ పాఠశాల ఆవరణంలో కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, మైల్ సముద్రం చంద్రశేఖర్, వార్డ్ మెంబర్ రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశంకర్, వీరితోపాటు 100మందికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

అభివృద్ధిని చూడండి- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

కొండాపురం పంచాయతీలో ఉషశ్రీ చరణ్ రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కొండాపురం పంచాయతీలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది, ఆదివారం గాజులవాండ్లపల్లి, ముద్దల కుంట్లపల్లి, రెడ్డి చెరువు కట్ట, మరువపల్లి, రాగి మాకులపల్లి, కొండాపురం గ్రామాలలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసి గ్రామ గ్రామా న సందర్శించారు. గడపగడపకు తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకా లను, అభివృద్ధిని చూడండి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి అంటూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు, 2024 ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత వెంకటరమణ, ఎంపీటీసీ సునంద జయ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కామకారెడ్డిపల్లి గోవిందరెడ్డి, నాగార్జున రెడ్డి, డీలర్లు ఆనంద్‌కుమార్, బయపరెడ్డి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, జెడ్పికోఆప్షన్ డాక్టర్ భాషా,సర్పంచ్ సరోజ నాగేనాయక్, ఉప సర్పంచ్ రాజా రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షుడు పాటూరి శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో చిన్నారి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని గొట్లూర్ గ్రామంలో కమతం కార్తిక జన్మదిన వేడుకలు వృద్ధుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. కార్తిక తల్లిదండ్రులు కమతం మహాలక్ష్మి, కమతం బాబురావు, సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధుల ఆశీస్సులను పొందారు. తదుపరి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆరాధ్య బాబయ్య, జగన్, గిరీష్, మానస, భాగ్యలక్ష్మి, నవ్య, గంగాదేవి, ఎర్రాయిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఎం రాష్ట్రీయ బాల పురస్కార అవార్డుకు గురుకుల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థి సూర్య ప్రసాద్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆటల విభాగంలో అందించే ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2022లో ఆఫ్రికా ఖండంలో టాంజానియా దేశంలోని కిలి మంజారో పర్వతాలను, లడక్ ప్రాంతంలోని పుల్లు పర్వతాన్ని సూర్య ప్రసాద్ అధిరోహించాడని, ఆ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సూర్యప్రసాద్ కుటుంబాన్ని అభినందిస్తూ రూ.6లక్షల రూపాయల రివార్డ్ అందించిందన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారు ఆంధ్రప్రదేశ్ తరపున సూర్యప్రసాద్‌ను 2024 సంవత్సరానికి కాను బాలల అవార్డుకు నామినేట్ చేశారన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే వేడుకలలో పాల్గొనే అవకాశం ఈ చిన్నారికి దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సూర్య ప్రసాద్‌కి అవార్డు రావడంపై గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్.నరసింహరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. చిన్నారి సూర్యప్రసాదును ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రశంసించారు.

ఘనంగా యోగి వేమన జయంతి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని తెలుగు తల్లి విగ్రహం నుంచి బెంగళూరు రోడ్డులోని వేమన విగ్రహం వరకు భారీ ర్యాలీగా, రెడ్డి జేఏసీ హిందూపురం కమిటీ వారు, ప్రబోధానంద స్వామి వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ యోగివేమన జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి, గుడ్డంపల్లి వేణు రెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, వైసీపీ నాయకురాలు మధుమతి రెడ్డి, రెడ్డి జేఏసీ అధ్యక్షుడు వెంకటేష్‌రెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగువారి చరిత్ర సంస్కృతి సాహిత్యాలలో విశిష్టమైన స్థానం కలిగిన మహనీయుడు యోగివేమన అని, ఆ ప్రజాకవి సంఘ సంస్కరణను సాహితీ సేవను స్మరించుకుందామని కొనియాడారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, మదన గోపాల్‌రెడ్డి పరమేష్‌రెడ్డి, సుబ్బిరెడ్డి పల్లి బ్రహ్మానందరెడ్డి, సుబ్బిరెడ్డిపల్లి సుబ్బిరెడ్డి, రాజారెడ్డి, డాక్టర్ అశోక్‌రెడ్డి, తిమ్మరెడ్డి, శ్రీ ప్రబోధానందస్వామి ట్రస్ట్ హిందూపురం కమిటీ ప్రెసిడెంట్ శీన, ముదిరెడ్డిపల్లి ప్రెసిడెంట్ ఆదినారాయణ పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: పడమర నడిమ్‌పల్లి పంచాయతీ వడ్డిపల్లి గ్రామం నుంచి సుమారు 40 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీని వీడి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. తెలుగుదేశం పార్టీలోకి పల్లెల నుంచి పెద్ద ఎత్తున పార్టీలోకి చేరుతుండడం హర్షించ దగ్గ విషయమని, కలిసిమెలిసి పార్టీని విజయ పతాకాలకు చేర్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మాజీ ఉప సర్పంచ్ ఆర్.వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ ఆర్.రమణయ్య,యమున, శంకరయ్య, వెంకట స్వామి, సోమ శేఖర్, అంజినేయులు, రత్నమయ్య, పవన్,నారాయణ, టి.రమణ, జి.మహేంద్ర, కె.రవి, ఈ.రంజిత్ నాయక్, ఆర్.నాగ రాజు,వి.కృష్ణయ్య, వి.రామంజి నాయులు,ఓ.జయ రాములు, బి. నారాయణ, కొండల వాండ్ల పల్లి నుంచి టి.కృష్ణ తదితరులకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

24న గోదా రంగనాయకుల కళ్యాణం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో ఈనెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 నుండి 12 గంటల లోపు శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేష్, అర్చకులు శ్రీధర్ శర్మ, దేవస్థాన కమిటీ, కళ్యాణ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో ఈ కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహిస్తామని, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. కళ్యాణోత్సవ వేడుకలు శాశ్వత నిధికి గాను దాతలు ఇచ్చిన మొత్తం బ్యాంకులో వేయగా వడ్డీతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో అన్నదానం చేస్తామని, కళ్యాణోత్సవంలో పాల్గొనేవారు ముందుగా తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు.

ధర్మవరం కవికి అవార్డు కైవసం

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో కళావేదిక వారు 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ధర్మవరం పట్టణానికి చెందిన యువ కవి దోరనాల గురు కాశీ విశ్వనాథ్ పాల్గొని తన కవిత్వం లో" సరియైన నాయకున్ని ఎన్నుకో" అన్న కవితలో తన ప్రతిభను చాటి అందర్నీ ముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా గురు కాశీ విశ్వనాథ్‌కి కళావేదిక చైర్మన్ ప్రతాప్ ఘనంగా సన్మానిస్తూ శ్రీశ్రీ కళావేదిక అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కవులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నారులకు భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: చిన్నారులకు భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా బాలవికాస్ కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి తెలిపారు. రాజేంద్రనగర్‌లోని బాలవికాస్ సెంటర్లో చిన్నారులకు బాలవికాస్ తరగతులను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే అయోధ్య రామయ్య విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని బాల వికాస్ సెంటర్లో చిన్నారులకు శ్రీరామ జయరామ అనే నామ సంకీర్తన చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిన్నారులకు మంచి అలవాట్లు, భారతీయ సంస్కృతి, దైవభక్తి, సమాజంలో క్రమశిక్షణతో మెలిగే పద్ధతులను వివరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గురువులు నీలవేణి, చౌడమ్మ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించండి మహాప్రభో..

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: సోమగట్ట పంచాయతీ చెరువు ముందరపల్లి గ్రామంలో పలువురు ఉపాధి కల్పించండి మహాప్రభువు అంటూ వేడుకుంటున్నారు, పంచాయతీకి సంబంధించిన ఉపాధి హామీ సిబ్బంది గ్రామాలలో ఎప్పుడో పర్యటిస్తూ తూతూమంత్రంగా పనులు చేస్తున్నాడని.. ఈ పంచాయతీలో ఎక్కడ కూడా పనులు చేస్తున్న పాపాన పోలేదని, గతంలో చేసిన పనులకు కొన్ని బిల్లులు రాలేదన్నారు. అధికారులు స్పందించి తమకు పనులు కల్పించి ఆదుకోవాలంటున్నారు.

నేడు ప్రతి ఇంట పూజా కార్యక్రమాలు నిర్వహించండి,,

- అయోధ్యలో బాలరామయ్య విగ్రహ ప్రతిష్ఠాపన
- విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వేణుగోపాల్

విశాలాంధ్ర-ధర్మవరం: జనవరి 22వ తేదీ సోమవారం అయోధ్యలో జరుగుతున్న మర్యాద పురుషోత్తముడు విరాజమాన్ ప్రభూ శ్రీ రామ చంద్ర మూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పట్టణంలోని ప్రతి ఇంటా పూజా కార్యక్రమాలు నిర్వహించాలని వీహెచ్‌పీ అధ్యక్షుడు పులిచెర్ల వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ ఉదయాన్నే ప్రతి ఇంటా పూజారి కార్యక్రమాలు, పండుగ చేసుకోవాలని, ఉదయం 11 గంటలకు దగ్గర గల దేవాలయానికి వెళ్లి పూజతో పాటు భజన కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. అయోధ్య శ్రీరామ పూజిత పవిత్ర అక్షింతలను కుటుంబ సభ్యులు అందరూ ఆశీస్సులుగా తలమీద ధరించాలని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి దీపావళి పండుగలాగా బాణాసంచా కాల్చాలని తెలిపారు. కార్యక్రమంలో అన్నం అరవిందు, షాకే వివేకానంద, చట్ట నారాయణ స్వామి, బండి నాగభూషణ, పోలిశెట్టి వెంగ ముని, దూదెప్ప పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోదా. రంగనాయకుల కళ్యాణం,,



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తేరు బజారులో గల వాసవి కళ్యాణ మండపం (కొత్త సత్రంలో) ఆదివారం శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనాథ్ శర్మ వేద మంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ, కళ్యాణోత్సవ వేడుకలను, సాంప్రదాయ పద్ధతిలో భక్తాదులు నడుమ నిర్వహించారు. తొలుత ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత, వివిధ పూలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీరామ భజన మందిర నిర్వాహకులు దేవతా కృష్ణమూర్తి, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, జయంతి ప్రసాద్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఈ గోదా రంగనాయకుల కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా దాతలు దేవత కుటుంబ సభ్యులచే నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం 700 మంది భక్తులకు అన్నదానం చేశారు. శ్రీరామ భజన మందిరం సభ్యులు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

60 కుటుంబాలు వైసీపీలో చేరిక..

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎనిమిదవ వార్డు.. కేశవ్ నగర్కౌన్సిలర్ బ్రహ్మయ్య వార్డ్ ఇంచార్జ్ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో 60 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబాల వారందరికీ కూడా పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు తో నేడు 60 కుటుంబాలు చేరడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగపడుతూ అభివృద్ధి బాటలో ముందడుగు వేసిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎసీపీని అధిక మెజార్టీతో గెలిపించేందుకు నేడు పార్టీలో చేరిన 60 కుటుంబాల వారు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. చేనేతలకు ప్రతి సంవత్సరం రూ. 24 వేల చొప్పున 5 సంవత్సరాల పాటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని, మరోసారి ముఖ్యమంత్రిని ఆశీస్సులు అందజేయాలనీ తెలిపారు. కార్యక్రమంలో కేశవ్ నగర్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాయగూరల మార్కెట్ వీధిలోగల వాసవి హాస్పిటల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని హాస్పిటల్ వ్యవస్థాపకులు, చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్తగిరి హాస్పిటల్ బెంగళూరు వారి సహాయ సహకారంతో ఉచిత గుండె జబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీ స్టోన్, క్యాన్సర్ శిబిరంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ శిబిరానికి 342 మంది రోగులు హాజరయ్యారని, వీరందరికీ వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఎంపికైన 84 మంది వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో గుండె ఆపరేషన్లు 34, నరాల ఆపరేషన్లు 23, కిడ్నీల ఆపరేషన్లు 27 మంది కలరని తెలిపారు. సప్తగిరి హాస్పిటల్ వైద్యులు అభిషేక్, అది రాజ్, లిఖిత్ లు రోగులకు వైద్య చికిత్సలను అందించారు. ఈ శిబిరంలో ఉచితంగా బీపీ, ఈసీజీ, స్కానింగ్ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో గుండె సంబంధిత, మూత్రపిండా, నరాల సంబంధిత సమస్యలపై రోగులు అధికంగా పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచితంగా బస్సు సౌకర్యం, మందులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి హాస్పిటల్ కార్యనిర్వాహకులు రాజేష్, మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తప్పక పాటించాలి..

- డాక్టర్ అనిల, డాక్టర్ సుబ్రమణ్యం

రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజలందరూ కూడా ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలను తప్పక పాటించాలని డాక్టర్ ఆర్.అనిల, డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం ప్రభుత్వ ఆస్పటల్ పక్కన కళాజ్యోతి సర్కిల్లో గల అనిల ఆసుపత్రి వారు మండలంలోని గోట్లురు రైతు భరోసా కేంద్రంలో ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరంలో చిన్నపిల్లలకు, వృద్ధులకు, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులు, జ్వరం, ఒళ్ళునొప్పులతో పాటు అన్ని రకాల జబ్బులకు వైద్య చికిత్సలు అందించారు. శిబిరంలో 252 మంది పేద రోగులకు ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. తదుపరి డాక్టర్లు చిన్న పిల్లల ఆరోగ్య విషయంపైన, వృద్ధుల ఆరోగ్యంపై పలు ఆరోగ్య సూత్రాలను వారికి వివరించారు. చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. శిబిర నిర్వహణకు సహకరించిన సర్పంచ్ నర్సమ్మ, వనం శ్రీనివాసులకు హాస్పిటల్ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, జనవరి 2024

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-కణేకల్లు: రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలోని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బేలోడు రామాంజనేయులు,ఇతని కుటుంబ సభ్యుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కణేకల్లు మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు యర్రగుంట రామాంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షుడు ఆలూరు గంగాధర డిమాండ్ చేశారు. కణేకల్లు లో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గుమ్మగట్ట మండల బేలోడు గ్రామంలో వైసిపి దళిత విభాగం నాయకుడు రామాంజనేయులు, కుమారుడు చంద్రశేఖర్, పెద్దకోడలు , వీరి అన్న కుమారుడు మహారాజ్ పై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేసిన పోలీసులు దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వీరిపై దాడికి పాల్పడిన వారిలో కొంతమంది పై గతంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇలాంటి వారిని బయట తిరగనిస్తే మరెన్నో దాడులను చవి చూడాల్సిన పరిస్థితి వస్తుంది. 17 మంది రామాంజనేయులు ఇంటిపై దాడి చేయడంతో చంద్రశేఖర్, ఇతని అన్న భార్య తలలపై బలమైన గాయాలు అయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందారు. వాస్తవానికి బేలోడు రామాంజనేయులు అన్న కుమారుడు మహారాజు పై రాయదుర్గంలో ఈ గ్రామానికి చెందిన బీసీలు గొడవ పడుతుంటే రామాంజనేయులు కుమారుడు చంద్రశేఖర్ గొడవను వారించి సర్దిచెప్పి పంపించాడు . మళ్లీ గ్రామంలో మహారాజును బీసీ మహిళ చెప్పు తో కొట్టింది. రాయదు ర్గంలో గొడవ ను వారించిన చంద్రశేఖర్, ఇతని అన్న భార్య పై 17 మంది బీసీలు ఈనెల 14వతేదిన రాత్రి దాడికి పాల్పడి వారిని తీవ్రంగా గాయపరిచారు. చిన్నపిల్లలు ఉన్న సంగతి కూడా మరిచి బీసీలు దాడికి పాల్పడుతుంటే రామాంజనేయులు చిన్న పిల్లలు ను తీసుకుని ఇంటిలో కి తీసుకెళ్ళారు. అతనని ఇంటిలోనే పెట్టి తాళాలు వేశారు.గొడవ వారించిన కుటుంబం పై అమానుషంగా 17 మంది దాడి చేసి హత్యా యత్నం చేయడమే కాకుండా కులం పేరుతో నోటికొచ్చినట్టు దుర్భాషలాడారు. మీ అంత చూస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. ఇలాంటివారు బయట తిరిగితే అనేక దాడులకు పాల్పడే అవకాశా లు ఉన్నాయి వీరిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయని యెడల గుమ్మగట్ట పోలీస్ స్టేషన్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం తలపెట్టనున్నట్లు తెలిపారు .ఎమ్మార్పీఎస్ నాయకులు తుంబిగనురు ముక్కన్న, కలేకుర్తి ఏర్రిస్వామి, మాణిక్య,లక్ష్మి నారాయణ, సురేష్, శ్రీనివాసులు, రామకృష్ణ , వంశీ, కణేకల్లు నాగరాజు పాల్గొన్నారు.

41వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-పామిడి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 41వ రోజు ఆదివారం నిరవధిక సమ్మెను కొనసాగించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్ జయంతి మాట్లాడుతూ మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని,గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు,టిఏ,డిఏ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. యఫ్.ఆర్.ఎస్ యాప్ రద్దు చేయాలన్నారు. అన్ని కేంద్రాల్లోనూ కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింప చేయాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.బీమా అమలు చేయాలన్నారు .వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అంగన్వాడి వర్కర్స్ ను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమ్మెకు రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ మద్దతు ఇచ్చారు. మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్. హెల్పర్స్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాల్ కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి రామదాసు ఇంట్లో చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు కొత్తపల్లి రామదాసు నాల్గు రోజులక్రితం బెంగళూరుకు వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపు లు పగలు గొట్టి బీరువాలో ఉన్న రూ.3.50లక్షలు దొంగిలించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారిస్తున్నారు.

మట్కా జూదం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రాల్లో శనివారం చిగతుర్పి గ్రామ సమీపంలో ఇద్దరు వ్యక్తులు మట్కా జూదం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎస్సై అన్వం ముని ప్రతాప్ అదుపులో తీసుకొని కేసు నమోదు చేసుకుని ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి మోసము చేసి ప్రజలతో మట్కా జూదము ను ఆడించి, మట్కా నంబర్లు వ్రాస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ ఉండగా వారిపై రైడ్ చేసి, ఇద్దరినీ అదుపులోకి తీసుకుని, వారి నుండి మొత్తం 1,02,400 రూపాయల డబ్బును, మట్కా పట్టీలను, మట్కా వ్రాయుటకు ఉపయోగించిన 02 బ్లూ బాల్ పాయింటు పెన్నులను మరియు 01 మొబైల్ ఫోన్ ను సీజ్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రఫిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - హిందూపురం : కోటిపి సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ సరస్వతి అదేప్ప అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఎంపీడీఓ. నరేంద్ర, హౌసింగ్ ఏఈ. నారాయణ రెడ్డి, వ్యవసాయ అధికారి. సురేంద్ర నాయక్, ఐకేపీ సీసీ ఆదినారాయణ, ఎపిఓ అప్పస్వామి, ఎంపీటీసీ సభ్యులు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, బీజేపీ కార్యకర్తలు, బీజేపీరాష్ట్ర నాయకలు రమేష్ రెడ్డి, పార్థ సారథి, నగేష్, స్థానిక వైయస్సార్ సిపి నాయకులు బసిరెడ్డి, అదేప్ప, హనుమంత రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు చక్రపాణి రెడ్డి, హరిప్రసాద్ మేడ, ఛాలెంజ్ రాముడు, పణీ, గ్రామ పెద్దలు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

24న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-యాడికి : బీమండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో లయన్స్, లియో క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల్ చెరువు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ ఉచిత వైద్య కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనరుగా గొర్ల సుదీర్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనరుగా గొర్ల సుధీర్ రెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా నియమితులైన సుధీర్ మాట్లాడుతూ..పార్టీ నాకు అప్పగించిన భాద్యత ను సమర్ధవంతంగా నిర్వహించి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు జీ.యం.శేఖర్, అసెంబ్లీ ఇంచార్జ్ సాకే. ఓబిలేసు, మచ్చా. అదిశేషారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

రథసప్తమి పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం బుదగవి గ్రామంలో వెలసినసూర్యనారాయణ స్వామి దేవస్థానంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించనున్న రథసప్తమి వేడుకలకు సంబంధించి ఆదివారం ఆలయంలో పోస్టర్లను విడుదల చేశారు.ఆలయ కార్యనిర్వా హన అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 15 గురువారం నుండి 16 శుక్రవారం వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రథసప్తమికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు సూర్యనారాయణ స్వామి మరియు ఈశ్వర స్వామి ఆలయంలో స్వామివారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి. గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులుప్రకాశ్ స్వామి,బసవరాజు స్వామి గ్రామస్తులు ధనుంజయ, ఎర్ర స్వామి వైస్ సర్పంచ్ ,ఎర్రి స్వామి,సురేష్ ,రామాంజనేయులు,తిప్పేస్వామి ,శాంతారాం, అల్బీర మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

టిప్పర్ నుంచి రాళ్లు పడి మహిళకు గాయాలు

విశాలాంధ్ర-పుట్లూరు : పుట్లూరు నుంచి తాడపత్రి కి రోడ్డు నిర్మాణం కోసం గత కొన్ని నెలలుగా మట్టిని తరలిస్తున్నారు. అయితే టిప్పర్ల రాకపోకల వల్ల రోడ్డు ఇప్పటికే పూర్తిగా దెబ్బతినింది. దీంతో చాలామంది ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆదివారం పి. చింతలపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళ తన భర్త లక్ష్మీనారాయణ రెడ్డితో కలిసి మోటర్ సైకిల్ పై తాడపత్రి నుంచి పుట్లూరు వస్తున్న సమయంలో అధికలోడుతున్న ఎదురుగా వస్తున్నటువంటి టిప్పర్ నుంచి రాళ్లు పడడంతో రాజేశ్వరి అనే మహిళకు గాయాలయ్యాయి ఆమె దంతాలు ఊడిపోవడం జరిగింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మత్తుల పనులు జరిపి అధిక లోడుతో తిరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు.

టీడీపీ నాయకుడుని పరామర్శ

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : బొమ్మనహాల్ మాజీ జెడ్పిటిసి, టీడీపీ సీనియర్ కుమ్మరి మల్లికార్జున ను టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును అధివారం పరామర్శించారు. ఇటీవల ఆపరేషన్ కావడంతో బొమ్మనహాళ్ లోని విశ్రాంతి తీసుకుంటున్న కుమ్మరి మల్లికార్జున ను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలు పై అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈయనతో పాటు టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, పయ్యావుల నాగరాజు, మాజీ సర్పంచ్ కేశప్ప, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామిడి: స్థానిక రహమత్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరుగనున్న జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీడీపీ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ జితేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు కేవలం 80 రోజులు మాత్రమే ఉందని అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ ప్రజా వ్యతిరేక విధివిధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివకుమార్, బోల్లు శ్రీనివాస్ రెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, సుంకప్ప, రాజేష్ నాయక్, గాదిలింగప్ప గౌడ్, బి.రంగస్వామి, మండ్ల శ్రీనివాసులు, ఉప్పర రామాంజనేయులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని అడ్డుకున్న 12 మంది అంగన్వాడి కార్యకర్తలపై కేసు నమోదు

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శనివారం ఉరవకొండకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌ని అంగన్వాడి కార్యకర్తలు అడ్డుకున్నారని విధులకు ఆటంకం కలిగించి నందుకు ఉరవకొండ తాహసిల్దార్ ఫిర్యాదు మేరకు 12 మంది అంగన్వాడీ కార్యకర్తలపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.అంగన్వాడి కార్యకర్తలపై కేసు నమోదు చేయడం పట్ల సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, చెన్నరాయుడు, సుల్తాన్ తీవ్రంగా ఖండించారు. హక్కుల కోసం పోరాడుతున్న మహిళలపైఅక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమన్నారు. మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

లారీ బోల్తా

స్వల్ప గాయాలతో బయటపడిన డ్రైవర్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉప్పరహాళ్ క్రాస్ సమీపంలోని బళ్లారి, కళ్యాణదుర్గం రాహదారి పై ఆదివారం వేకువజామున భారీ లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కర్ణాటకలోని త్వారణగల్లు జిందాల్ ఫ్యాక్టరీ స్లాగ్ ఫౌడర్ లోడింగ్ చేసుకోని హిందూపురంకు వెళ్తున్న లారీ మండలంలోని ఉప్పరహాళ్ క్రాస్ సమీపలోకి తెల్లవారుజామున 4 గంటల సమయంలో అదుపుతప్పి పక్కన ఉన్న మాగానిలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బబ్లుసింగ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లారీ బోల్తా పడటంతో ఒక విద్యుత్ స్తంభం కూలిపోయింది. ఈ సమయంలో కరెంట్ సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. సమాచారం అందుకున్న బొమ్మనహాళ్ పోలీసులు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: అక్రమంగా కర్ణాటకలోని బళ్ళారి నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి 624 టేట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజినేయులు ఆదివారం తెలిపారు. మండలంలోని ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన బోయ బసవరాజు, తలారి వన్నూరుస్వామి, ఎరుకుల నాగరాజు అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా బొమ్మనహాళ్ చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 624 మద్యం ప్యాకెట్లు బయట పడినట్లు తెలిపారు. మద్యం టేట్రా ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహానాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని శివకృష్ణ సాయి వృద్ధాశ్రమం లో ఆదివారము ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ.శే. జింకా గురునాథ రాయల్ జయంతి సందర్భంగా వీరి స్నేహితులు ఉమ్మడి గురు ప్రసాద్ సేవ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి,దేరంగుల మణికంత, విజయ్, పవన్ వృద్ధాశ్రమం నందు వృద్దులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన ఇంట్లో ఏవైనా కార్యములు చేసుకునే వారు వృద్ధాశ్రమాలలో చేసుకుంటే, వృద్ధులను సంతోషపెట్టి తాము కూడా వృద్ధులతో కలిసి సంతోషంగా గడపవచ్చు అన్నారు. దాతల కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములు, సిరి, సంపదలు, సుఖసంతోషాలు, ఉద్యోగ, వ్యాపార, అభివృద్ధి జరగాలని వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్గిరప్ప, హుస్సేన్ భాషా,మాబు వలి పాల్గొన్నారు.

మాదిగల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉమ్మడి అనంతపూరు జిల్లా లో ఈనెల 31వ తేదీన జరిగే మాదిగల మహా సమ్మేళనాని కి భారీగా మాదిగలు తరలి వచ్చి జయప్రదం చేయాలని మాదిగల ఉమ్మడి జిల్లాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహా సమ్మేళనానికి సంబంధించిన పోస్టులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టకోవడానికి రావాల్సిన వాటాకై రాజ్యాధికారానికై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బావి తరాలకు భద్రతను, భవిష్యత్తును ఇచ్చే విధంగా భారతావని నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నాయకులు నారాయణ స్వామి మాదిగ, సామ్రాట్ మధు మాదిగ, బంగి నాగ మాదిగ, నేరమెట్ల ఎల్లన్న, మీసు గ రామాంజనేయులు , మీసు గ గోపాల్, పాల్తూరు ఆనంద్ రాజ్, లతవరం చంద్రశేఖర్, రాజ్ కుమార్, రాము ,రేణిమకులపల్లి ఓబయ్య ,పృథ్వి, సాయి వి సి కె గోపాల్ ,మహేష్, హనుమన్న ,ముష్టూరు రామకృష్ణ, మధు, రాజశేఖర్, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీసీల పల్లకీ మోస్తూ అండగా ఉన్న జగనన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - పెనుకొండ : మండలంలోని మావుటూరు పంచాయతీలో మంత్రి ఉషాశ్రీచరణ్ హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంత వీరు సత్తార్‌పల్లి మావటూరు సిద్దపట్లపల్లి గ్రామాలలో ఆత్మీయ పలకరింపులో భాగంగా గ్రామస్తులకు అభివాదం చేసుకుంటూ పర్యటించారు. అనంతరం గ్రామంలో నూతనంగా రూ.48.63 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభిం చారు. తర్వాత వైసీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన టీములకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మన బీసీల పల్లకీ మోస్తున్న మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జననేత సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించి గెలుపించమని, ముఖ్యమంత్రి నీ చేసుకుందామని పచ్చ పార్టీలు అభూత కల్పనలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని, ప్రజలు టీడీపీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, శివయ్య, వైశాలి జయశంకర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, నరసింహప్ప, మండల స్థాయి సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న నమ్మినందుకు మాకు చిప్పే...

విశాలాంధ్ర - పెనుకొండ : అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సమస్యలు పరిష్కారం కోసం గత 41 రోజుల నుండి నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కొబ్బరి చిప్ప పెట్టుకొని జగనన్న నమ్మినందుకు ఈ చిప్పే గతి అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని జగన్మోహన్ రెడ్డికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజర్ భాష, అంగన్వాడి యూనియన్ నాయకులు జయమ్మ, బావమ్మ సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు సమచిత స్థానం

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రానికి చెందిన సాకే రమేష్ ను రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా, చర్మాల రామును రాప్తాడు మండల ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా మాజీ మంత్రి పరిటాల సునీత ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందిస్తూ పార్టీ మనకు సముచిత స్థానం కల్పిస్తోందని, మనందరం పార్టీ కోసం కష్టపడి పని చేసి, పార్టీ బలోపేతం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాలు, గంగలకుంట రమణ, కృష్ణ, గేట్ సత్తి, జూటూరు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కలిగిన విద్యార్థుల ఎంపికకు ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ పాఠశాలలో2024 సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభయ మరియు నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు పూర్తి అయిన తరువాత ఇంటర్మీడియట్, ఏపీఆర్జేసీ, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్, కార్పొరేట్ కళాశాలలో విద్యను అభ్యసించ డానికి ఆర్జిటి, సెట్ మొదలైన ప్రవేశాలకు అర్హత సాధించేందుకు గాను ప్రతిభ కలిగిన 60 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు సూపర్ 60 వ్యవస్థాపక డైరెక్టర్ తాటికొండ వెంకట్ తెలిపారు. ఆదివారం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 2333 మంది విద్యార్థులు ఆన్లైన్లో ప్రవేశ పరీక్షలు రాశారని వీరిలో 500 మందిని ఎంపిక చేసి మరో దప పరీక్షలు నిర్వహించి వీరిలో 120 మందిని ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. జిల్లాల నుంచి 60 చొప్పున ఉమ్మడి జిల్లాలో ఎంపికైన 120 మందికి ఏప్రిల్ లో ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల చేత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణ కాలంలో వారికి వసతి, భోజనము, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు భోజనం వసతిని కూడా వారు కల్పించారు. ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం వీరన్న, ఆయుర్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి వీరితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని పెద్ద పడమల గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడలు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రంగారావు, మున్సిపల్ కమిషనర్ రవి ఎంఈఓ లు నాగరాజు, రామ గోవింద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగున ఉన్న క్రీడాకారులను వెలికి తీయుదానికి ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ, పట్టణస్థాయి క్రీడాకారులు మండల స్థాయి పోటీలలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొన్నారు. దీనికి సంతోషిస్తున్నాం. త్వరలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నాము. కావున నియోజకవర్గంలోని మండలాల లోని క్రీడాకారులందరూ పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-ఉరవకొండ: శ్రీరామచంద్రమూర్తి మరియు సంపూర్ణ రామాయణం గురించి ఆదివారం ఉరవకొండ షిరిడి సాయిబాబా కమిటీ ప్రోత్సాహంతో సునీత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేషధారణ, వకృత్వపు మరియు డ్రాయింగ్ పోటీలలో దాదాపు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు హేమాద్రి కుటుంబ సభ్యులు జైశ్రీరామ్ మెడల్స్ ను అందజేశారు. ఈ పోటీలకు సంబంధించి న్యాయ నిర్ణయితలుగా ఉపాధ్యాయులు శ్రీదేవి, శైలజ, గంగాధర్, అమరేంద్ర, నాగరాజు, చంద్రశేఖర్, రవి, శ్రీనివాసులు, సునీత రెడ్డి, వరలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున అయోధ్య రాముని రంగవల్లులు అందంగా వేసి భక్తిని చాటుకున్నారు.

మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

విశాలాంధ్ర - ఆత్మకూరు : మండలంలోని తోపుదుర్తి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి గోపాల్ అనారోగ్యంతో మరణించగా ఆదివారం తోపుదుర్తి గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, నెట్టెం వెంకటేష్, మండల ఇన్చార్జి ధర్మవరపు బాలాజీ,తెలుగు యువత రాష్ట్రప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర యువజన కార్యదర్శిగా తాండ్ర విక్రమ్

విశాలాంధ్ర - యాడికి : యాడికి పట్టణానికి చెందిన తాండ్ర విక్రమ్ ను రాష్ట్ర యువజన కార్యదర్శిగా ఆదివారం ఎన్నుకున్నారు.సత్యసాయి జిల్లా ధర్మవరంలో తొగట వీర క్షత్రియ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మోదం వీరాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో తొగటవీర క్షత్రియ రాష్ట్ర యువజన కార్యదర్శిగా యాడికి మండలముకు చెందిన 'తాండ్ర విక్రమ్'ను ఎన్ను కున్నారు .ఈ సందర్భంగా తాండ్ర విక్రమ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన తొగట వీర క్షత్రియ రాష్ట్ర నాయకులు పుట్లూరు రామకృష్ణ కి, రాష్ట్ర యువజన అధ్యక్షులు, అరుణ్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సులువు శ్రీలత , జాతీయ నాయకురాలు జయశ్రీ , క్షత్రియ కులభాంధవులు పాల్గొన్నారు..

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - ఉరవకొండ : ఈనెల 23వ తేదీన ఉరవకొండకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్న దృష్ట్యా బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం జిల్లా కలెక్టర్ గౌతమి, మరియు జిల్లాఎస్పీ, జాయింట్ కలెక్టర్, అన్ని ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి యువనేత ప్రణయ్ రెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయడానికి సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు.

విద్యార్థులకు నిస్వార్థ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిస్వార్థ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 80 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు వరదరాజుల ఆధ్వర్యంలో ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు పరిరక్షణలో నిర్వహించిన పరీక్షల్లో ఇన్విజలేటర్లు చిత్రలింగప్ప రంగన్న శ్వేత నిస్వార్థ అభయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నరసింబాది రంగరాజు కలిసి విజేయవంతం చేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులకూడా ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుల గణన సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర- పుట్లూరు: మండల వ్యాప్తంగా కుల గణన సర్వే ఈనెల 19వ తేదీ నుంచి ప్రారంభమైందని ఈ సర్వే 28 వరకు జరుగుతుందని ఇప్పటికి 26% పూర్తీ అయిందని ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలియజేశారు. అనంతరం వివిధ గ్రామాలలో జరుగుతున్నటువంటి కులగణనను పరిశీలించి మాట్లాడుతూ త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు తెలియజేశారు. ప్రజలందరూ కూడా కులగణనకు సంబంధించి అవసరమైన సమాచారం సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు చెప్పి సహకరించాలని సూచించారు.